APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

12-04-2026
ఆదివారం
హైదరాబాద్
సంపుటి: 17 | సంచిక: 169
పేజీలు: 04 | వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.expresstelugudaily.com



## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- ఉదయం 11 గంటలకు ఫలితాల ప్రకటన
- లక్షలాది విద్యార్థుల్లో ఉత్కంఠ
- త్వరితగతిన మూల్యాంకనం పూర్తి చేసిన బోర్డు

2



పశ్చిమ బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేస్తామని ప్రకటిస్తూ, అపీజ్‌మెంట్ రాజకీయాలకు పూర్తిగా ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లా జంగిపూర్‌లో నిర్వహించిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికను ప్రస్తావిస్తూ, అది టీఎంసీ పాలనకు ముగింపు పలికే మార్గదర్శకమని పేర్కొన్నారు. టీఎంసీ ప్రభుత్వంపై మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మా మాటీ మానుష్" నినాదంతో అధికారంలోకి వచ్చిన పార్టీ ఇప్పుడు చొరబాటుదారుల మద్దతుపై ఆధారపడుతోందని ఆరోపించారు. బెంగాల్ ప్రజలు ఇక ఈ రాజకీయాలను సహించరని, బెంగాలీలు తమ రాష్ట్రంలో మైనారిటీగా మారే పరిస్థితి రానివ్వమని అన్నారు.

# బెంగాల్‌లో యూనిఫాం సివిల్ కోడ్ అమలు

### అపీజ్‌మెంట్ రాజకీయాలకు చెక్ పెడుతాం

### బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

### టీఎంసీపై ఘాటు విమర్శలు

**జంగిపూర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పశ్చిమ బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేస్తామని ప్రకటిస్తూ, అపీజ్‌మెంట్ రాజకీయాలకు పూర్తిగా ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ముర్షిదాబాద్ జిల్లా జంగిపూర్‌లో నిర్వహించిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికను ప్రస్తావిస్తూ, అది టీఎంసీ పాలనకు ముగింపు పలికే మార్గదర్శకమని పేర్కొన్నారు. టీఎంసీ ప్రభుత్వంపై మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మా మాటీ మానుష్" నినాదంతో అధికారంలోకి వచ్చిన మిగతా2లో...



# మోదీ..రాహుల్ మాటామంతి

### ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషణ

- పార్లమెంట్ ప్రాంగణంలో ఆసక్తికర సన్నివేశం
- జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా నివాళులు
- సోషల్ మీడియాలో దృశ్యాలు వైరల్
- ఇటీవల అసెంబ్లీ ఎన్నికల వేళ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు

**నేషనల్ డెస్క్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కలుసుకున్నారు. జ్యోతిబా పూలే 200వ జయంతి నివాళులర్పించే కార్యక్రమంలో భాగంగా తారసపడ్డారు. తరచుగా విమర్శించుకునే వీరిద్దరూ అక్కడ సరదాగా మాటామంతి జరుపుకోవడం, నవ్వుతూ మాట్లాడుకోవడం రాజకీయ వర్గాల్లో, సోషల్ మీడియాలో ఆసక్తికరంగా మారింది. తరచుగా ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకునే ఇరువురు నేతలు ఒకే ఫ్రేమ్‌లో, స్నేహపూర్వకంగా కనిపించడం విశేషం. తొలుత ఇతరులను పలకరిస్తూ వెళ్లిన మోదీ.. వెనక్కి వచ్చి రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పార్లమెంట్ ప్రాంగణంలోని 'ప్రేరణా స్థల్ ఈ అరుదైన ఘటనకు వేదికైంది. ఈ ఇద్దరు అగ్రనేతల నవ్వుల ముచ్చట్లు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నాయి.

**ఇటీవల తీవ్ర విమర్శలు**

తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీ నడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. మిగతా2లో...

### మహిళా రిజర్వేషన్ బిల్లు

# చారిత్రాత్మకం

- దేశ రాజకీయాల్లో కొత్త యుగానికి నాంది
- మహిళల ప్రాధాన్యాన్ని గుర్తించిన మోదీ
- ఈ బిల్లు కోసమే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు హర్షణీయం
- చట్టసభల్లో గణనీయంగా పెరగనున్న అతివల ప్రాతినిధ్యం
- తెలంగాణలో డీలిమిటేషన్‌తో పెరగనున్న ఎంపీ స్థానాలు
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దేశవ్యాప్తంగా ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మహిళా 33శాతం రిజర్వేషన్ బిల్లును ప్రధాని మోదీ పార్లమెంట్‌లో తీసుకువచ్చి మహిళల ప్రాధాన్యాన్ని మరింతగా చాటిచెప్పారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ అన్నారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు మహిళలకు గౌరవం కల్పించే అనేక కార్యక్రమాలను మోదీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. "నారీ శక్తి వందన్ అధినియమ్" ద్వారా మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. 2029 ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ అమలు చేయాలనే మిగతా2లో...

# డీజిల్, ఇంధనంపై ఎగుమతి సుంకం పెంపు

### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

### తక్షణమే అమల్లోకి కొత్త ధరలు

### డీజిల్‌పై రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ కూడా పెంపు

### ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తక్షణ చర్యలు

### ఆర్థికశాఖ నోటిఫికేషన్..



**నేషనల్ డెస్క్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డీజిల్పై ఎగుమతి సుంకాన్ని పెంచింది. లీటర్ పై 21.5 రూపాయల నుంచి 55.5 రూపాయలకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. ఇక విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై కూడా లీటర్ పై ఎగుమతి సుంకాన్ని పెంచింది. రూ.29.5 నుంచి 42 రూపాయలకు పెంచుతున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. పెట్రోల్ పై ఎగుమతి మిగతా2లో...

## అధికారం శాశ్వతం కాదు

- రేవంత్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు
- అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న సర్కార్
- ముఖ్యమంత్రి చరిత్రహీనుడిగా మిగిలిపోతాడు
- ఫోర్త్ సిటీ ఒక పెద్ద డ్రామా.. తన కుటుంబ సభ్యులకు భూములు కట్టబెట్టేందుకు కుట్ర
- నిషేధిత భూముల జాబితాతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు..
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రభుత్వం మనదే..
- సీఎం, రెవెన్యూ మంత్రిపై కేటీఆర్ విమర్శలు
- ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరు

2



### తప్పుడు మాటలు మాట్లాడితే

# చెప్పు తెగుద్ది

### బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం మానుకోవాలి

- మేడారం పనుల్లో అవినీతికి పాల్పడలేదు
- అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అక్రమాల్లేవ్
- కాంగ్రెస్ అధికారంలోకి రావడం తట్టుకోలేకపోతున్నరు
- తనను ఎన్నికల్లో ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చు
- ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రలోభాలకు గురిచేసినా లొంగలేదు
- ప్రతిపక్ష పార్టీకి మంత్రి సీతక్క ఘాటు హెచ్చరిక
- త్యాగం, సేవ కాంగ్రెస్ లక్షణాలు
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

2

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com

Contacts
తెలంగాణ
95500 21491

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

# తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది



**ములుగు, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పదేళ్లు తెలంగాణను సొంత ఆస్తిగా భావించిన బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోగానే అసత్య ఆరోపణలకు దిగుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ఆధారాలు లేకుండా మాట్లాడితే సహించమని, తప్పుడు మాటలు మాట్లాడితే చెప్పు తెగుద్ది అంటూ తీవ్రంగా హెచ్చరించారు. అవసరమైతే కోర్టులకు వెళ్లి పరువు నష్టం దావాలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే కొంతమందిపై సైబర్ క్రైమ్ కేసులు కూడా నమోదు చేసినట్లు వెల్లడించారు. మేడారం అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడా అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బందికి ఫోన్ల కొనుగోలు విషయంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలను ఆమె ఖండించారు. కేంద్రం సూచించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహించామని చెప్పారు. మొదట రూ. 14 వేలు కోట్ వచ్చినప్పటికీ దాన్ని రద్దు చేసి, చివరకు 11,650 రూపాయలకు ఫోన్లు కొనుగోలు చేశామని వివరించారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు లెక్కలు చెబుతున్నాయని అన్నారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్లో ఘనంగా నిర్వహించారు.

**పథకాలపైనా దుష్ప్రచారం**

బస్సు ఉచిత ప్రయాణం, మహిళలకు రుణాలు, రైతులకు మద్దతు వంటి పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటిపై దుష్ప్రచారం జరుగుతోందని సీతక్క తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలకు అసహనం పెరుగుతోందని విమర్శించారు. మేడారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులపై వచ్చిన విమర్శలను సీతక్క కొట్టిపారేశారు. గద్దెల వద్ద జరిగిన ప్రమాదాన్ని రాజకీయంగా వాడుకోవడం సరికాదని పేర్కొన్నారు. పనుల్లో లోపం ఉంటే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తప్పుడు ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కొని పార్టీ ప్రతిష్టను కాపాడాలని సీతక్క పిలుపునిచ్చారు. ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే వెంటనే స్పందించాలి, అవసరమైతే కేసులు పెట్టాలి అని సూచించారు.

**పదవులు కాదు.. సేవే ముఖ్యం**

పదవులు పొందడం కంటే పార్టీకి పని చేయడం ముఖ్యమని స్పష్టం చేశారు. పార్టీలో పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని, పని చేయని వారు కనుమరుగవుతారని సీతక్క హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే పార్టీ అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం ప్రజల మధ్యే ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కష్టపడి పనిచేసిన నాయకులకే ఉన్నత పదవులు వస్తాయని, అందుకు ఉదాహరణగా మహేష్ గౌడ్ ఎదుగుదలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని సీతక్క ఆరోపించారు.

**త్యాగానికి ప్రతీక కాంగ్రెస్: మహేష్ కుమార్ గౌడ్**

పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ దేశంలోనే కాక ప్రపంచంలో అత్యంత చారిత్రాత్మకమైన పార్టీ అన్నారు. పార్టీ శాశ్వతమని, ప్రభుత్వాలు వస్తూ పోతాయని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కార్యకర్తల కష్టం కీలకమని గుర్తుచేశారు. రాష్ట్రంలో గత పాలనలో భారీ అప్పులు పెరిగినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పథకాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. ములుగు జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, దేవాదుల ప్రాజెక్టు అభివృద్ధి వంటి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ త్యాగానికి ప్రతీక అని పేర్కొంటూ, సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని వదులుకున్న ఉదాహరణను గుర్తుచేశారు. పదవుల కోసం కాకుండా సేవ కోసం కాంగ్రెస్ పని చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన వల్ల రాష్ట్రానికి భారీ అప్పులు మిగిలాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని ఆరోపించారు. బీజేపీపై కూడా విమర్శలు చేస్తూ, ప్రజలకు వాగ్దానాలు అమలు కాలేదని అన్నారు.

**ఘనంగా ప్రమాణస్వీకారం**

ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కు వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మొదట గట్టమ్మ కు ప్రత్యేక పూజలు చేసి భారీ ర్యాలీతో లీలా గార్డెన్ కు చేరుకున్నారు.లీలా గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారం శాశ్వతం కాదు..

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అన్ని వర్గాలను మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు అనుచరుల కోసం పేదవాళ్ల భూములను అరాచకంగా గుంజుకుంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని చీత్కరించే రోజులు తప్పకుండా వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి పదవి దిగిపోయిన తర్వాత కనీసం పలకరించే నాథుడు కూడా ఉండడని, కానీ ఇదే రేవంత్ రెడ్డి తన అధికారాన్ని, పదవిని చూసుకొని అహంకారంతో ప్రవర్తిస్తున్నారన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఆ విషయం మర్చిపోయి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం దాదాపు రెండు నెలల పాటు అన్ని రకాల అన్యాయాలు, అక్రమాలు చేసిన తర్వాత ఇబ్రహీంపట్నం, ఖ్యాతనపల్లి మున్సిపాలిటీల్లో భారత రాష్ట్ర సమితి గులాబీ జెండా ఎగిరిందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు భారత రాష్ట్ర సమితి వాళ్లు గెలిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అక్రమంగా చైర్మన్ పదవులను తీసుకునేందుకు అనేక దురాగతాలకు పాల్పడిందని, అయితే చివరికి న్యాయం గెలిచిందని కేటీఆర్ అన్నారు.

**కొత్త తరం నాయకత్వం రావాలి**

ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసముందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుంటున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడు.

**చేసిందేంలేదు**

ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు.

**అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట**

మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలే. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తట్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు.

## బెంగాల్‌లో యూనిఫాం సివిల్ కోడ్ అమలు

**(మొదటి పేజీ తరువాయి)**

పార్టీ ఇప్పుడు చొరబాటుదారుల మద్దతుపై ఆధారపడుతోందని ఆరోపించారు. బెంగాల్ ప్రజలు ఇక ఈ రాజకీయాలను సహించరని, బెంగాలీలు తమ రాష్ట్రంలో మైనారిటీగా మారే పరిస్థితి రానివ్వమని అన్నారు.

**అవినీతి, హింస అంశాలపై దాడి**

అవినీతి, హింస అంశాలను కూడా మోదీ ప్రధానంగా ప్రస్తావించారు. ప్రజల డబ్బు దోచుకునే వారిని రక్షిస్తున్నవారు అధికారంలో ఉంటే పరిస్థితి మారదని, బీజేపీ అధికారంలోకి వస్తే అవినీతి పాలకులు జైలుకు వెళ్తారని హెచ్చరించారు. రామ్ నవమి వేడుకల సందర్భంగా బెంగాల్‌లో జరిగిన హింసను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాన్ని ఎత్తిచూపారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో వేగంగా జనాభా మార్పులు జరుగుతున్నాయని, ఇది బెంగాల్ గుర్తింపుకే ముప్పుగా మారిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు కేవలం అధికార మార్పు కోసం కాకుండా, రాష్ట్ర అస్మితను కాపాడే పోరాటమని పేర్కొన్నారు. టీఎంసీ ఎన్నికల ముందు కుట్రలకు దిగుతోందని, కృత్రిమ మేధస్సుతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు అలాంటి ప్రయత్నాలకు లోనుకాకూడదని పిలుపునిచ్చారు. ముర్షిదాబాద్ ప్రాంతంలోని పట్టు రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో వారి భవిష్యత్తు దెబ్బతిందని విమర్శించారు. బెంగాల్ ఎన్నికల్లో యూనిఫాం సివిల్ కోడ్, అవినీతి, చొరబాటుదారుల అంశాలను ప్రధానంగా తీసుకున్న బీజేపీ... టీఎంసీపై దూకుడు పెంచింది. దీంతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మోదీ..రాహుల్ మాటామంతి

**(మొదటి పేజీ తరువాయి)**

ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు.

## డీజిల్, ఇంధనంపై ఎగుమతి సుంకం పెంపు

**(మొదటి పేజీ తరువాయి)**

సుంకం విధించలేదు. డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతులపై సుంకాల పెంపుతో దేశీయ వినియోగానికి సరిపడా ఇంధనం అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అంతర్జాతీయ ఇంధన మార్కెట్ లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, దేశీయ అవసరాలకు సరిపడా ఇంధనాన్ని అందుబాటులో ఉంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది.

**సుంకం పెంపు.. మార్పులు**

హైస్పీడ్ డీజిల్‌పై ఎగుమతి సుంకాన్ని లీటరుకు రూ. 55.5 కు పెంచారు. గతంలో ఇది రూ. 21.5 గా ఉండేది. విమాన ఇంధనం ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై సుంకాన్ని లీటరుకు రూ. 42 కు పెంచారు. గతంలో ఇది రూ. 29.5 గా ఉండేది. పెట్రోల్‌పై ఎగుమతి సుంకంలో ఎటువంటి మార్పు లేదు. ఈ కొత్త ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆర్థిక శాఖ తెలిపింది. డీజిల్‌పై రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్‌ను కూడా పెంచింది. దీనిని లీటరుకు రూ. 36 గా నిర్ణయించగా... ఫైనాన్స్ యాక్ట్ 2002లోని ఎనిమిదో షెడ్యూల్‌లో మార్పులు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్థిక శాఖ వివరించింది. "దేశీయ మార్కెట్‌లో ఇంధన లభ్యతను నిర్ధారించుకోవటంతోపాటు ధరల వ్యత్యాసం వల్ల ఎగుమతిదారులు అనవసర ప్రయోజనం పొందకుండా నిరోధించడానికి ఈ చర్యలు అవసరం" అని ఒక ఉన్నతాధికారి వివరించారు. సెంట్రల్ ఎక్సైజ్ యాక్ట్ 1944 , ఫైనాన్స్ యాక్ట్ నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ తక్షణ చర్యలు చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- ఉదయం 11 గంటలకు ఫలితాల ప్రకటన
- లక్షలాది విద్యార్థుల్లో ఉత్కంఠ
- త్వరితగతిన మూల్యాంకనం పూర్తి చేసిన బోర్డు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను ఏప్రిల్ 12న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రకటించారు. సుమారు 9.97 లక్షల మంది విద్యార్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ప్రథమ సంవత్సరంలో 4.41 లక్షల మంది, ద్వితీయ సంవత్సరంలో 5.07 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన తక్కువ సమయంలోనే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి ఫలితాలను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి సబ్జెక్టులో కనీసం 35 శాతం మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత లభిస్తుంది. 75 శాతం పైగా మార్కులు సాధించిన వారికి A గ్రేడ్, 60 నుంచి 74 శాతం మధ్య మార్కులు సాధించిన వారికి B గ్రేడ్ కేటాయిస్తారు. ఫలితాల అనంతరం మార్కులపై సందేహాలు ఉన్న విద్యార్థులకు రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుందని బోర్డు తెలిపింది.




# మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

**(మొదటి పేజీ తరువాయి)**

ఉద్దేశంతో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం హర్షణీయం అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ మాట్లాడారు.

**ఎన్నో ఏళ్ల కల**

ఎన్నో సంవత్సరాలుగా మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడినా, గత ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపలేదు. కానీ ప్రధాని నరేంద్ర మోదీ గారు అన్ని పార్టీలను సమన్వయం చేసి ఈ బిల్లును తీసుకురావడం గొప్ప విషయం. ఈ బిల్లు అమలు అయితేనే దాని సార్థకత ఉంటుంది. అందుకే అన్ని పార్టీల ఎంపీలు పార్టీలు అతీతంగా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది కేవలం ఒక చట్టం కాదు... కోట్లాది మహిళల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీక. దేశ రాజకీయాల్లో కొత్త యుగానికి నాంది పలికే బిల్లు ఇది. మరోవైపు మన తెలంగాణ రాష్ట్రంలోనే మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. ఈ బిల్లు అమలైతే, డిలిమిటేషన్ తర్వాత తెలంగాణలో పార్లమెంట్ స్థానాలు పెరిగి, దాదాపు 9 మంది మహిళలు పార్లమెంట్‌కు వెళ్లే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా సుమారు 273 మంది మహిళలకు అవకాశం లభిస్తుంది. అసెంబ్లీ స్థాయిలో కూడా మహిళలకు పెద్ద ఎత్తున ప్రాతినిధ్యం పెరుగుతుంది. తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు పెరిగితే, దాదాపు 60 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా ఉండే అవకాశం ఉంది... అని అరుణ అన్నారు.

**దాదాపు 15 సంవత్సరాలు అమల్లో**

ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా గణనీయ ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ రిజర్వేషన్ మూడు టర్ములు అంటే దాదాపు 15 సంవత్సరాలు అమల్లో ఉండే అవకాశం ఉంది. మహిళలు రాజకీయాల్లోకి పెద్ద ఎత్తున రావడం వల్ల పాలనలో నాణ్యత, పారదర్శకత పెరుగుతుంది. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ, ఈరోజు అన్ని రంగాల్లో తన ప్రతిభను నిరూపిస్తోంది. ఐటీ, ఇండస్ట్రీ, వైద్య, విద్య రంగాల్లో మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారు. అదే విధంగా రాజకీయాల్లో కూడా మహిళలకు అవకాశం ఇస్తే దేశ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ 40 సంవత్సరాలుగా మహిళా సాధికారత గురించి మాట్లాడినా, చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. ఈరోజు కూడా ఈ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు చేయడం ద్వారా వారి నిజమైన వైఖరి బయటపడుతోంది. మోదీ ప్రభుత్వం మహిళల గౌరవం, ఆత్మగౌరవం కోసం అనేక కీలక కార్యక్రమాలు చేపట్టింది. స్వచ్ఛ భారత్ ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించడం, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం ద్వారా మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు.

**వికసిత్ భారత్ లక్ష్యంగా..**

జనధన్ యోజన, ముద్రా రుణాలు, స్టార్టప్ ప్రోత్సాహకాల ద్వారా మహిళల ఆర్థిక స్థితి బలపడింది. మహిళలు స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తున్నారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం. మహిళలు రాజకీయాల్లోకి రావడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమస్యలు చట్టసభల్లో బలంగా ప్రతిధ్వనిస్తాయి. మహిళల ఆరోగ్యం, పోషణ, విద్య కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, టీకాలు, ఆరోగ్య శిబిరాలు.. ఇవన్నీ మహిళల సంక్షేమానికి దోహదపడుతున్నాయి. మహిళా సంఘాలు ఈరోజు డ్రోన్ టెక్నాలజీ నేర్చుకుని వ్యవసాయంలో సేవలు అందిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నాయి. 'లఖ్‌పతి దీదీ', 'స్టాండ్ అప్ ఇండియా' వంటి పథకాల ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. మహిళలను ఎవరూ తక్కువ అంచనా వేయకూడదు. అవకాశాలు ఇస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణిస్తారని ఇప్పటికే నిరూపించారు. అందుకే, దేశంలోని ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలి. 2029లోనే ఈ బిల్లు అమల్లోకి వచ్చేలా సహకరించాలి. అదే మహిళల గౌరవాన్ని పెంచే నిజమైన నిర్ణయం అవుతుంది... అని డీకే అరుణ అన్నారు.

# హోర్ముజ్ దాటిన 'జాగ్ విక్రమ్'

- ట్రూస్ తర్వాత తొలి భారత నౌక ప్రయాణం
- ఇంధన సరఫరాకు మార్గం సుగమం
- ఎల్పీజీ సరఫరా క్రమంగా పునరుద్ధరణ
- ఇరాన్–అమెరికా యుద్ధ విరామంతో తెరుచుకున్న జలమార్గం

**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు కొంత సడలడంతో భారత ఇంధన భద్రతకు ఊరట లభించే పరిణామం చోటుచేసుకుంది. అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక విరమణ అమలులోకి వచ్చిన నేపథ్యంలో భారత జెండా నౌక జాగ్ విక్రమ్ విజయవంతంగా హోర్ముజ్ జలసంధిని దాటి గల్ఫ్ ఆఫ్ ఒమాన్ వైపు ప్రయాణించడం కీలక మలుపుగా మారింది. ట్రూస్ అనంతరం ఈ వ్యూహాత్మక జలమార్గాన్ని దాటిన తొలి భారత నౌక కావడంతో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. ముంబై కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న గ్రేటర్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీకి చెందిన ఈ నౌక మధ్యస్థాయి గ్యాస్ క్యారియర్‌గా పనిచేస్తోంది. సుమారు 26 వేల టన్నుల డెడ్‌వెయిట్ సామర్థ్యంతో ఈ ట్యాంకర్ దాదాపు 20 వేల టన్నుల లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌ను రవాణా చేస్తున్నట్లు వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం మధ్య హోర్ముజ్ జలసంధిని విజయవంతంగా దాటి, శనివారం మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమాన్‌లోకి ప్రవేశించి తూర్పుదిశగా ప్రయాణం కొనసాగించినట్లు ట్రాకింగ్ సమాచారం వెల్లడించింది. మార్చి నెల నుంచి గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అనేక భారత నౌకలు అక్కడే నిలిచిపోయిన విషయం తెలిసిందే. తాజాగా 'జాగ్ విక్రమ్' ప్రయాణంతో గల్ఫ్ నుంచి బయటకు వచ్చిన భారత నౌకల సంఖ్య తొమ్మిదికి చేరింది. అయినప్పటికీ ఇంకా సుమారు 15 భారత జెండా నౌకలు ఆ ప్రాంతంలోనే చిక్కుకుపోయి తమ వంతు కోసం ఎదురుచూస్తున్నాయి. పశ్చిమాసియాలో జరిగిన ఘర్షణల ఉధృత సమయంలో దాదాపు 30 భారత నౌకలు హోర్ముజ్ పరిసరాల్లో నిలిచిపోయాయి. వీటిలో కొన్నే సురక్షిత ప్రాంతాలకు చేరుకోగలిగాయి. మిగిలినవాటితో పాటు అనేక విదేశీ ట్యాంకర్లు, గ్యాస్ క్యారియర్‌లు కూడా ఇంకా జలసంధి పశ్చిమ భాగంలోనే నిలిచిపోయి ఉన్నాయి. ఈ నేపథ్యంలో జలమార్గం పునరుద్ధరణ ఎంత కీలకమో ఈ పరిణామం వెల్లడిస్తోంది.

**భారత్‌కు హోర్ముజ్ ప్రాణాధారం**

ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఇంధన వినియోగ దేశంగా ఉన్న భారత్ తన అవసరాల్లో సుమారు 88 శాతం ముడి చమురు, గ్యాస్‌ను దిగుమతుల ద్వారానే పొందుతోంది. ఈ దిగుమతుల్లో ఎక్కువ భాగం హోర్ముజ్ జలసంధి ద్వారానే దేశంలోకి ప్రవేశిస్తుంది. ముఖ్యంగా ఎల్పీజీ సరఫరాల్లో 90 శాతం వరకు గల్ఫ్ దేశాల నుంచే రావడం వల్ల ఈ మార్గం భారత ఇంధన భద్రతకు కీలక జీవనాడిగా మారింది. ఈ జలమార్గం మూసివేయబడిన సమయంలో దేశీయంగా ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య రంగాలకు ఎల్పీజీ సరఫరాను గణనీయంగా తగ్గించాల్సి వచ్చింది. రవాణా, గృహ వినియోగానికి ప్రాధాన్యం ఇచ్చే విధంగా సరఫరాను పునర్విభజించడం జరిగింది.

**క్రమంగా సాధారణ స్థితికి..**

ప్రస్తుతం జలమార్గం మళ్లీ తెరుచుకోవడంతో ఇంధన సరఫరా క్రమంగా పునరుద్ధరించబడుతోంది. వాణిజ్య వినియోగదారులకు ఇప్పటికే 70 శాతం వరకు సరఫరా తిరిగి అందుతోంది. పారిశ్రామిక రంగం కూడా మళ్లీ ఊపందుకుంటోంది. ముఖ్యంగా ఎరువుల తయారీకి అవసరమైన గ్యాస్ సరఫరా పునరుద్ధరించడంతో యూరియా ప్లాంట్లు సుమారు 80 శాతం సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. గతంలో అత్యవసర అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి సరఫరాను పరిమితం చేసిన పరిస్థితి ఇప్పుడు సద్దుమణిగింది. ఈ వారం నాటికి మొత్తం పారిశ్రామిక రంగానికి కేటాయింపులు సాధారణ స్థాయికి చేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

**భవిష్యత్‌కు కేంద్రం వ్యూహాత్మక చర్యలు**

ఇటీవల ఏర్పడిన సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టిసారించింది. నగర గ్యాస్ పంపిణీ సంస్థలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేస్తూ, వాణిజ్య రంగాన్ని ఎల్పీజీపై ఆధారపడకుండా పైప్ నేచురల్ గ్యాస్ (PNG) వైపు మళ్లించే చర్యలు వేగవంతం చేస్తున్నారు. హోటళ్లు, కాంటీన్లు వంటి వాణిజ్య వినియోగదారులకు పైప్ గ్యాస్ కనెక్షన్లు త్వరితగతిన అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో గల్ఫ్ ప్రాంతంలో ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినా ఇంధన సరఫరా పూర్తిగా నిలిచిపోకుండా ఉండేందుకు ఈ వ్యూహం కీలకంగా మారనుంది. అయితే ప్రస్తుత విరమణ తాత్కాలికమే కావడంతో పరిస్థితి పూర్తిగా స్థిరపడిందని చెప్పలేమని నిపుణులు సూచిస్తున్నారు. గల్ఫ్ ప్రాంతంలో శాంతి పరిస్థితులు కొనసాగితేనే ఇంధన రవాణా నిరంతరంగా సాగుతుందని, లేకపోతే మళ్లీ అంతరాయాలు ఏర్పడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. హోర్ముజ్ జలసంధిని దాటిన 'జాగ్ విక్రమ్' ప్రయాణం భారత్‌కు తాత్కాలిక ఊరటను కలిగించినప్పటికీ, దేశ ఇంధన భద్రత ఇంకా అంతర్జాతీయ పరిస్థితులపైనే ఆధారపడి ఉందన్న వాస్తవాన్ని మళ్లీ గుర్తు చేసింది.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి

- సర్పంచ్ లోని జగన్
- కొల్లూరులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్ర ప్రారంభం


**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

దళారులను నమ్మి మోసపోకుండా మద్దతు ధరతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని కొల్లూరు గ్రామ సర్పంచ్ లోనీ జగన్ పేర్కొన్నారు. శనివారం పోతంగల్ మండలంలోని కొల్లూరు గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ లోని జగన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటుగా అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు,రైతులు తూకం వేసే కాటాకు పూజ చేసి వరి కొనుగోలు ప్రక్రియను మొదలుపెట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..2025 26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2389 అలాగే బి గ్రేడ్ రకం ధాన్యా నికి రూ.2369 ధర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు,ఏపీఎం భాస్కర్,సీసీ నాగలక్ష్మి,ఆర్ఐ సయ్యద్ అలీ,ఏఈఓ శంకర్, మాజీ సర్పంచ్ సంపత్,డ్వాక్రా మహిళ గ్రామ అధ్యక్షులు నిమ్మల శారద రమేష్,రైతులు లోని మారుతి,డి. మాధవరావు, హౌగిర్రావ్, ఎన్.హనుమంతు,నాగేష్,ఎల్.ప్రశాంత్,భీమ్రావు దేశాయ్,దిగంబర్, శంకర్,సత్యం,గ్రామ పెద్దలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## పూలే జయంతి వేడుకల్లో టిడిపి శ్రేణులకు వివాదం

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నందికొట్కూరు పట్టణంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల్లో తెలుగు తమ్ములలో విభేదాలు బట్టబయలు సాక్షాత్తు సామాజిక న్యాయం కోసం పోరాడే జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగింది.ఈ విషయంపై రెండో వార్డు మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ను టిడిపి పార్టీ కార్యక్రమాలకు పిలవకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడం జరిగింది. జ్యోతిరావు పూలే కు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఈ ఘటన చోటు చేసుకుంది దీంతో ఎమ్మెల్యే ఇద్దరికీ సర్ది చెప్పడంతో మాటల వివాదం సర్దుమనిగింది.



## కార్యకర్తలే బీజేపీ బలం


- అంజిరెడ్డి స్పష్టం
- కేంద్ర పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపు

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్ సూచించారు.కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని వారు స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సాయి లోటస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026" కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. పార్టీ బలోపేతం మరియు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే లక్ష్యంతో ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'అంత్యోదయ' సిద్ధాంతం ప్రకారం సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు అందించడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు.అలాగే నియోజకవర్గంలో పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడంలో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి రవిగౌడ్, రాజు, మండల అధ్యక్షులు దశరథ్, రాజశేఖర్ గౌడ్, అనిల్ రెడ్డి,శంకర్ పాటిల్, నిజానంద్ రెడ్డి, శ్రవణ్, జిల్లా నాయకులు బస్వారాజ్,అరుణ్ రాజ్, రజినీకాంత్, సాయిరాం, ప్రశాంత్,సాగుణాకర్ సాయి, మారుతీ రెడ్డి,బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు,శక్తి కేంద్రాల ఇన్చార్జులు పాల్గొన్నారు.

## విద్య వల్లనే విముక్తి

- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 199 వ జయంతి

నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్: నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య వల్లనే విముక్తి కలుగుతుందని మహాత్మ జ్యోతిరావ్ఫులె జయంతి సందర్భంగా నందికొట్కూరు శాసన సభ్యులు గిత్త జయసూర్య,నందికొట్కూరు పట్టణంలో జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ..సత్య శోధక సంఘాన్ని స్థాపించి,సామాజిక సమరసత కోసం పాటుపడిన వైతాళికుడు,కుల వ్యవస్థలోని అంతరాలను రూపుమాపేందుకు అహర్నిశలు కృషిచేసిన జ్ఞాన పథికుడు.విద్య ద్వారానే విముక్తి లభిస్తుందని నమ్మి, సమాజంలో పేరుకుపోయిన అసమానతలపై రాజీలేని పోరాటం చేసిన ధన్యజీవి మహాత్మ జ్యోతిబాపూలే ముఖ్యంగా మహిళా విద్య కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన వేసిన పునాదులు నేటికీ మనందరికీ మార్గదర్శకాలు. ఆయన ఆశయ సాధనలో భాగస్వాములవుతూ, వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పునరంకితమవ్వడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం ,మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సుమాంజలులు అర్పిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,జాకీర్ హుస్సేన్,షకీల్ అహ్మద్ లాయర్ జాకీర్, జమీల్, మూర్తి జావలి,క్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి, పాణ్యం వేణుగోపాల్,ఆర్ట్. శీను, ధర్మారెడ్డి,గిరి,శ్రీకాంత్ గౌడ్,ఎళయ ఆచారి,నిమ్మకాయల రాజు,నిమ్మకాల మోహన్,కళాఖర్,చాంద్బాషా,భరత్, లింగమయ్య,సర్వోత్తమ్ రెడ్డి,రజిని కుమార్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహిళ నాయకురాలు,మీనాక్షి దేవి,వనజ, అనురాధ, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఆపరేషన్ వజ్రపహార్‌లో విస్తృత తనిఖీలు

- అనుమానిత ప్రాంతాలు నేరచరిత్ర గల వారి ఇళ్లలో తనిఖీలు

**నంద్యాల,స్నేహిత ఎక్స్ ప్రెస్:** డి జెపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశముల మేరకు ఈగల్ చీప్ ఆకె రవికృష్ణ ఐపీఎస్, ఇజీపీ పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆధ్యర్యములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం " ఆపరేషన్ వజ్రప్రహార్ "లో భాగంగా నేర రహిత సమాజమే లక్ష్యంగా చేపట్టిన ఈ 'కార్డన్ సెర్చ్' నంద్యాల జిల్లా లోని నాలుగు నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు,ఢోన్ పోలీసు సబ్ డివిజన్లలో 11.04.2026 శనివారం తెల్లవారు జామున మెగా కార్టన్ మరియు సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలలో భాగంగా.నంద్యాల పట్టణంలోని హాట్స్పాట్ ఏరియా అయిన బయటి పేట మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాలలో నంద్యాల ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎ స్ ఆధ్వర్యంలో సిఐ 3 SI1 మరియు సిబ్బంది25 మందితో మెగా కార్డును సెర్చ్ నిర్వహించి 25 మంది అనుమానితుల ఇళ్లను చెక్ చేయడమైనది మరియు 20 వాహనాలను చెక్ చేసి రిలీజ్ చేయడమైనది, ఒక వాహనమును సరైన పత్రాలు లేని కారణంగా సీజ్ చేయడమైనది మరియు ఇద్దరు పాత గంజాయి నేరస్తుల ఇళ్ళను తనిఖీ చేయడమైనది. అదేవిధంగా ఆత్మకూరు మండలంలోని అమలాపురం కృష్ణాపురం గ్రామము మరియు అమలాపురం గ్రామాలలో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ పర్యవేక్షణలో ఆత్మకూరు సిఐ,రూరల్ సీఐ మరియు 2 ఎస్ఐ లు 30 సిబ్బందితో మెగా కార్డన్ & సెర్చ్ నిర్వహించబడింది.15 మంది అనుమానుతుల ఇళ్లను చెక్ చేయడము అయినది. మరియు సరైన పత్రాలు లేని 6 వాహనాలను, 6 గురు పాత గంజా నేరస్తుల ఇళ్లను చెక్ చేయడం జరిగింది గ్రామాల్లోని ప్రజలతో పోలీసులు మమేకమై గంజాయి, ఇతర డ్రగ్స్ ఎవ్వరు వాడకూడదని మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లమని వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని సుమారు 100 మంధిప్రజలతో ప్రతిజ్ఞ చేపించడమైనది జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడటంలో ఎస్పీ మార్గనిర్దేశంలో నంద్యాల జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.



## ప్రమాదాల నివారణకు చర్యలు

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

మండలంలోని భూపతిపూర్ గ్రామంలో వీధులలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి రాళ్ళని కార్యదర్శి హరికృష్ణ గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించి రవాణాకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. నిర్మాణాలు చేపట్టినప్పుడు అవసరం లేనటువంటి సామాగ్రి ఏమైనా ఉంటే రోడ్డుపై పెట్ట వద్దని తెలిపారు.


## ఘనంగా బుయ్యని సరళారెడ్డి జన్మదిన వేడుకలు

- ఆర్బీఓఎల్ ఎండికి శుభాకాంక్షల వెల్లువ
- మంబాపూర్ సాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు
- నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి బుయ్యని సరళా రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం
- ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలు

**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సతీమణి, ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది.శనివారం తాండూరులోని వారి నివాసంలో బుయ్యని సరళా రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, సరళారెడ్డి దంపతులను నాయకులు, మంబాపూర్ సాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంబాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి ఘనంగా సన్మానించారు. శాలువా,పూలమాల వేసి సరళారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా సాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..తన భర్త బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అడుగు జాడల్లో నడుచుకుంటూ బుయ్యని సరళారెడ్డి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు.విద్యా రంగంలో పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరోన్నె జరుపుకోవాలని, సామాజిక సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంబాపూర్ మాజీ సర్పంచ్ ఆర్. శ్రవణ్, వార్డ్ మెంబర్స్ టి.నర్సిములు, ఎం.చెంద్రప్ప,మంబాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండి మైపూస్, యువ నాయకులు కుర్వ శ్రీను, జి.హర్షవర్ధన్ రెడ్డి,టి.అంజయ్య, బాలప్ప,దస్తప్ప,శివారెడ్డి,పీటర్ యాదప్ప,వెంకటప్ప,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## పూలే ఆశయాలు కృషి చేయాలి

### రవీంద్రభారతిలో ఘనంగా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ..సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్షలను ఎదుర్కొని విద్య ద్వారానే మార్పు సాధ్యమని నిరూపించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. స్త్రీ విద్య, బహుజనుల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా జీవించే సమాజం కోసం పూలే కలలు కన్నారని, ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

నేటి యువత పూలే జీవిత చరిత్రను అధ్యయనం చేసి, ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బేతాళ స్వామి పాచిబండ్ల ప్రదర్శన



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రసిద్ధి చెందిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన స్వామి వారికి పాచి బండ్ల ప్రదర్శన తో బేతాళ స్వామి జాతర ఉత్సవాలు శనివారం ముగిసాయి. స్వామివారికి పాచిబండ్ల పురస్కరించుకొని వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ జాతరబండ్ల వద్ద డప్పు వాయిద్యాలు,నృత్యాలు ప్రదర్శిస్తూ బేతాళ స్వామి కి గోవిందా గోవిందా అంటూ ఆలయం చుట్టూ భక్తిశ్రద్ధలతో ఐదుసార్లు జాతర ప్రదక్షిణలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం బేతాళ స్వామివారి ఆలయం నుండి జాతర బండ్లను దుర్గామాత, పోచమ్మ ఆలయాలకు చేరుకొని చుట్టూ ఐదు ప్రదక్షణలు నిర్వహించారు. జాతర చివరి రోజు కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వందలాది మంది తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.వారం రోజులపాటు ఎంతో అంగారంగా వైభవంగా జరిగిన జాతర ఉత్సవాలు పాచి బండ్ల ప్రదర్శనతో ముగిసింది.

# నిత్యవసర సరుకులు అందించిన యువకులు



**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని మూట పెల్లి గ్రామానికి చెందిన బుడిమే నారాయణ అనారోగ్యంతో మరణించడంతో భార్య లక్ష్మికి కుటుంబ పోషణ భారమైంది. కుటుంబ యజమాని లేక ఇబ్బందిపడుతున్న కుటుంబాన్ని చూసి చలించి పోయిన కంటే అరవింద్ మున్నూరు కాపు సంఘ పెద్ద మనిషి భయ్యాని అజయ్ బుడిమే నారాయణలక్ష్మి దంపతుల కూతురు గౌతమి కొడుకు రాజేష్ కి నిత్యావసర వస్తువులు అందజేశారు.వీరు మాట్లాడుతూ మీకు ఎటువంటి ఇబ్బంది కలిగిన అందుబాటులో ఉంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు. సహాయం అందించిన అరవింద్,అజయ్ సర్పంచ్ కు నారాయణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగెం కీర్తన రమేష్ యూత్ వారు పాల్గొన్నారు.





# చైతన్యానికి నాంది జ్యోతిరావు పూలే

## గుజ్జల ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సామాజిక చైతన్యానికి నాంది సమాజంలోని మూఢనమ్మకాలు, అసమానతలు, అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజలలో మార్పును రగిలించే ఆలోచనా విధానం. మహాత్మా జ్యోతిరావు పూలే అని సమాజ సేవకుడు గుజ్జల గౌరీశ్వర్ నాయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుజ్జల గౌరీశ్వర్ నాయుడు,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జనరల్ సెక్రటరీ పిక్కిలి వెంకటేశ్వర్లు జ్యోతిరావు పూలే గాని పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చైతన్యగీతాలు,నాటికలు మరియు సామాజిక యాత్రలు వంటివి ప్రజలలో అవగాహన పెంచి, మెరుగైన సమాజ నిర్మాణానికి పునాది వేసింది జ్యోతిరావు పూలే దంపతులని అన్నారు.అన్యాయాలను, సామాజిక రుగ్మతలను ప్రశ్నించడం చైతన్యానికి మొదటి మెట్టు.ప్రజలను సామాజిక స్పృహతో కులవివక్ష పై చేసిన పోరాటం, భూపోరాటాలు సామాజిక చైతన్యానికి నాంది పలికాయి అన్నారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు కులమత బేధం లేకుండా అనుభవించి విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చునని గ్రహించి ప్రతి ఒక్కరికి విద్యపై అవగాహన కలిగించిన మహోన్నత వ్యక్తిత్వం జ్యోతిరావు పూలే అని అన్నారు.సమాజంలో చైతన్యం రావాలంటే అణగారిన వర్గాల గొంతుకను వినిపించడం, నిరంకుశత్వాన్ని ఎదిరించడం ఎంతైనా అవసరమని సమానత్వం సమాజ నిర్మాణం కోసం సంకల్ప దీక్షతో పోరాటం చేసిన జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు నరసింహులు,ఏసన్న,బీబీ,మూర్తి జాబి, సామాజిక కార్యకర్తలు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




# టాక్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**కోటగిరి స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పోతంగల్ మండలంలోని టాక్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మగరె పద్మావతి సాయికిరణ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పద్మావతి సాయికిరణ్ మాట్లాడుతూ. అసమానతలు లేని సమాజ స్థాపనకు పరితపించిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు.ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యదర్శి నాగార్జున,మహిళా సంఘ సభ్యులు మొరే.గంగాసాగర్, సురేఖ,పెద్దలు కాంబ్లే జ్యోతిపాల్, ప్రహ్లాద్,ప్రకాష్, గంగాధర్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**జహీరాబాద్:** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ (జేఏసీ) ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.శుక్రవారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ (జెఏసి) కార్యాలయంలో మహేందర్ మహారాజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగింది.అదే విధంగా పూలే ఫోటో కు పూలమాలలు వేసి, ఆయన చేసిన సామాజిక సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.."చదువు లేకపోతే జ్ఞానం ఉండదు,జ్ఞానం లేకపోతే నీతి ఉండదు" అన్న పూలే మాటలను స్ఫూర్తిగా తీసుకుని, బహుజన వర్గాలందరూ విద్యారంగంలో ముందడుగు వేయాలని జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. కావున ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల మధ్య ఐక్యతను చాటేలా ఈ జయంతి ఉత్సవాలను ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ ) సమన్వయం చేసింది.విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల అమలు మరియు బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని ఈ సందర్భంగా తీర్మానించారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో గురుజువాడ సర్పంచ్ ఎం.రాజేందర్,పీచేర్యాగడి తాండ సర్పంచ్ రాథోడ్ వినోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా జర్నలిస్ట్ రత్నం జన్మదిన వేడుకలు

- శాలువ పూలమాలతో సత్కరించిన కోహీర్ మున్సిపల్ చైర్మన్ అశోక్
- కోహీర్ మాజీ జడ్పీటీసీ రాందాస్

**జహిరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జర్నలిస్ట్ రత్నం జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన కార్యక్రమం కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్, కోహిర్ తాజా మాజీ జడ్పీటీసీ జి.రాందాస్,నాయకులు భాస్కర్,గుంజేటి గ్రామ సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రత్నంకు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్ కోహిర్ తాజా మాజీ జడ్పీటీసీ జి.రాందాస్, సర్పంచ్ దేశెట్టి పాటిల్, నాయకులు భాస్కర్ శాలువాకప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం అనేది ప్రజాస్వామ్యంలో నలగవ స్తంభం అని, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తలు రాస్తు మంచి పేరును సంపాదించుకోవలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ నాయకులు యిర్మీయా,నాయకులు కవేలి కృష్ణ,ముర్గల్,మొయిస్,రాజు ఇక్బాల్, రాజు అనిల్,ప్రశాంత్,జర్నలిస్ట్ నవీన్,సీనియర్ నాయకులు చంద్రశేఖర్ స్వామి,మాజీ ఉప సర్పంచ్ మొహమ్మద్ గౌస్,మొహమ్మద్ నవీద్, మొహమ్మద్ ఇమ్రాన్,శ్రీకర్ మడివల్, జర్నలిస్టులు తయ్యాబ్ అలీ,మ్యాతారి తుల్జరం, అబ్దుల్లా సిద్ధిఖి తదితరులు పాల్గొన్నారు.